విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com


# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 15 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



# వీరా బైరాన్‌పల్లి చరిత్ర



దేశం స్వాంతంత్ర్యం పొందింది. నిజాం ప్రాంతాన్ని పరిపాలిస్తున్న ఏడో నిజాం హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో కలపడానికి నిరాకరించాడు. తనని స్వతంత్ర రాజుగా ప్రకటించుకుని పాలన కొనసాగించాడు. ఓవైపు దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్న సందర్భంలో ఇక్కడి ప్రజల్లో స్వేచ్ఛాకాంక్ష పెరగిపోయింది. ఇదే సమయంలో మరింత నిరంకుశంగా వ్యవహరించాడు నాటి నిజాం రాజు. దీనికి తోడు నిజాం సైన్నికాధికారి కాశీం రజ్వి వ్యక్తిగత సైన్యం రజాకార్ల అరాచకాలు పెచ్చిమీరి పోయాయి. ప్రజల ఆస్తులతో పాటు మానప్రాణాలను దోచుకుంటున్నారు. ప్రశ్నిస్తే ప్రాణాలు తీసే పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామాల్లోకి రాజకారులు వస్తున్నారంటే గ్రామాలన్నీ నెలకొన్నాయి. గ్రామాల్లోకి రాజకారులు వస్తున్నారంటే గ్రామాలన్నీ భయంతో బిక్కుబిక్కుమంటూ తలదాచుకొనేవి. ఇలాంటి పరిస్థితుల్లో నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం మొదలైంది. సాయుధ పోరాటానికినాయకత్వం వహించిన కమ్యునిస్టు పార్టీ... పల్లెల్లో గ్రామ రక్షక దళాలు ఏర్పాటు చేసింది. చురకైన యువకులకు ఆయుధ శిక్షణ ఇచ్చి వారిని సాయుధులుగా మార్చింది ఆయుధాలు పట్టిన రైతులు, కూలీలు, బడుగు బలహీనులు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలోనూ బలమైన గ్రామ రక్షక దళం ఏర్పడింది. రజాకార్ల నుంచి తమ గ్రామాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యంతో బైరాన్‌పల్లి గ్రామస్థులంతా ఐక్యమయ్యారు. శుత్రువులపై దాడి చేయడానికి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న కోట బుర్జును పునర్ నిర్మాణం చేసుకున్నారు. నాటు తుపాకులు, మందు గుండు సామగ్రీ సమకూర్చుకున్నారు. ఓసారి లింగాపూర్ గ్రామానికి వచ్చిన రజాకార్లపై బైరాన్ పల్లిగ్రామ రక్షక దళం దాడి కూడా చేసింది.తమపై దాడి చేసిన బైరాన్‌పల్లిపై ఓ కన్నేసి ఉంచారు రజకారులు. తీవ్ర కోపంతో ఉన్నవారు ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని అనుకున్నారు. ఓసారి దాడి చేయగా... బైరాన్ పల్లి గ్రామ రక్షక దళంతిప్పికొట్టింది. ఈ ఘటనలో 20 మంది రజాకార్లు ప్రాణాలు కోల్పోయారు. రెండోసారి దాడి చేసిన రజాకార్లు గ్రామంలో అడుగు పెట్టలేకపోయారు.దీంతో కాసీం రజ్వీ పర్యవేక్షణలో 3వసారి దాడికి సిద్ధం చేసుకున్నారు. 500 మందికి పైగా నిజాం సైనికులు, రజాకార్లుఆయుధాలు, ఫిరంగులతో ఆగస్టు 27వ తేదీ 1948 రోజు తెల్లవారుజామున గ్రామంపై మెరుపుదాడి చేశారు. ఫిరంగులతో దాడి చేశారు.ఈ దాడిలో బుర్జులోని ఓ గదిలో నిల్వ చేసుకున్న మందుగుండు సామగ్రీ పేలిపోవడంతో పాటు.. దానిపై నుంచి దాడి చేస్తున్న గ్రామ రక్షక సభ్యులు చనిపోయారు.దీంతో గ్రామం బైరాన్‌పల్లిని తమ అధీనంలోకి తీసుకున్నారు. అక్కడి ప్రజల రక్తాన్ని ఎరులై పారించారు. 90 మందికి పైగా యువకులనుచిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మలు ఆడించారు. వారిపై అత్యాచారాలు చేశారు ఈ ఘటనల్లో 118 మందికిపైగా మృతిచెందినట్లు చరిత్ర చెబుతోంది. ఈ నరమేధం నాటి భారత ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకునే చర్యలు మొదలయ్యాయి. ఆ తర్వాత 21 రోజుల్లో.. అంటే సెప్టెంబర్ 17 నాటికి హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. ఆపరేషన్ పోలో పేరుతో భారత సైన్యాల దాడికి నిజాం సర్కార్ చేతులెత్తిసింది. దీంతో నిజాం చేతుల్లో ఉన్న హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు విముక్తి పొందారు. నాటి నుంచి బైరాన్‌పల్లి.. వీర బైరాన్‌పల్లి అయింది.నాటి పోరాట పటిమకు సాక్షిగా నిలిచిన గ్రామంలోని బుర్జు శిథిలావస్థకు చేరుకుంది. సంస్మరణ దినం సందర్భంగా నాడు అసువులు బాసిన 118 మంది అమరుల ఆత్మశాంతి కోసం కార్యక్రమాలు కూడా చేస్తున్నారు.



## శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి

Retrd.JUDGE

ప్రజా స్వేచ్ఛ తెలుగు పత్రిక ఎడిటర్

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 15 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-




## నీట్‌అక్రమాలపై సిబిఐ దూకుడు

- పలువురిపై కేసులు నమోదు
- అక్రమాలను ఆరా తీస్తున్న అధికారులు


ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

నీట్ అక్రమాలపై దర్యాప్తు బాధ్యతలను స్వీకరించిన సీబీఐ జోరు పెంచింది. బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో నీట్ అవకతవకలకు సంబంధించి నమోదైన ఒక్కో కేసును రీ రిజిస్టర్ చేసింది. రాజస్థాన్‌లో మూడు కేసుల దర్యాప్తును స్వీకరించింది. మహారాష్ట్రలోని లాతూరులో యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) నమోదు చేసిన మరో కేసును కూడా సీబీఐ స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. కాగా.. నీట్ అక్రమాలపై బిహార్, గుజరాత్‌లో నమోదైన -మిగతా 2 లో

# ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

- స్పీకర్ పదవికి పోటీని పెట్టిన కాంగ్రెస్
- ఓంబిర్లాకు పోటీగా కొడికున్నల్ సురేశ్ నామినేషన్
- నేడు స్పీకర్ ఎన్నికకు ఓటింగ్





ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ ఎన్నికకు పోటీ జరుగుతోంది. అధికార ఎన్‌డిఎ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి సై అంటోంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బీజేపీ, ఎన్డీయే కూటమికి విపక్ష కాంగ్రెస్ భారీ షాక్ ఇచ్చింది. సంఖ్యా బలం తక్కువున్నా.. కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపింది. ఈ మేరకు కేరళ నుంచి 8సార్లు ఎంపీగా గెలుపొందిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా కూటమి నుంచి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆయన మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవిని -మిగతా 2 లో



## నేడు స్కూళ్ల బంద్‌కు ఎబివిపి పిలుపు

తరంగాలు-హైదరాబాద్

ప్రైవేటు బడుల్లో ఫీజులను నియంత్రించాలని, సర్కారు బడుల్లో వసతులు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బుదవారం స్కూళ్ల బంద్‌కు ఎబివిపి విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ఒక ప్రకటనలో తెలిపారు. సర్కారు బడుల్లోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాల -మిగతా 2 లో



## లోక్‌సభలో తెలుగు ఎంపిల ప్రమాణం

- అసదుద్దీన్ పాలస్తీనా నినాదాలు
- మండిపడ్డ లోక్‌సభ ఎంపిలు
- రికార్డుల్లో తొలగిస్తామన్న ప్యానల్ స్పీకర్

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

పార్లమెంట్‌లో మంగళవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సోమవారం నాడు కొందరు ఎంపీలు లోక్‌సభలో ప్రమాణం చేశారు. మంగళవారం సైతం ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమం కొనసాగించారు. ఈ క్రమంలో ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం దుమారం రేపింది. అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే అసదుద్దీన్ ఒవైసీ వివాదాస్పద నినాదాలు చేశారు. ప్రమాణం పూర్తి చేస్తూ చివర్లో జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అని అసదుద్దీన్ నినాదాలు చేశారు. అసదుద్దీన్ జై పాలస్తీనా -మిగతా 2 లో



## ఢిల్లీలో బిజీగా సిఎం రేంవత్

-నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్

న్యూఢిల్లీ,

ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను -మిగతా 2 లో

# జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

- ఫోన్ చేసి మాట్లాడిన పార్టీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్
- మంత్రి పదవి ఇస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా ప్రచారం
- జీవన్ ఇంటికి వెళ్లి చర్చించిన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు
- రాజీనామా అంశాన్ని ఉపసంహరించుకున్న జీవన్‌రెడ్డి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత మీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది మీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు. అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ -మిగతా 2 లో





## భవిష్యత్ బిఆర్‌ఎస్‌దే.. ఎవరూ తొందరపడకండి

- ఎమ్మెల్యేలతో కెసిఆర్ లంచ్ మీటింగ్

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, -మిగతా 2 లో

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ...

తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ మాదిగలు కోరారు. మంగళవారం హైదరాబాదులో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో పి ఆర్ ఓ శైలేష్ రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో కలిసి అందజేశారు.అనంతరం -మిగతా 2 లో



-మిగతా

# నేడు స్కూళ్ల బంద్‌కు ఎబివిపి పిలుపు

(మొదటి తరువాయి)

దృష్టికి అనేక సార్లు తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా, ఆయా మేనేజ్?మెంట్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకొస్తామని అనేక హామీలు ఇచ్చినా, ఇప్పటికీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఈ నెల 26న జరిగే స్కూళ్ల బంద్?కు మేనేజ్ మెంట్లు సహకరించాలని కోరారు.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేంవత్

(మొదటి తరువాయి)

అర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం అయిందని మండిపడ్డారు. సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాదిమంది విద్యార్థుల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం. తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది

# లోక్‌సభలో తెలుగు ఎంపిల ప్రమాణం

(మొదటి తరువాయి)

అనడంపై అధికార పక్ష నేతలు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ పై యుద్ధంలో హమాస్ తో ఆశ్రయం ఇచ్చిన పాలస్తీనాకు భారత ఎంపీ ఎలా మద్దతు ఇస్తారని బీజేపీ ఎంపీలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనిపై స్పందించిన స్పీకర్ ఆ పదాలను రికార్డ్స్ నుంచి తొలగిస్తామని చెప్పారు. ఎవరైనా వివాదాస్పద నినాదాలు చేస్తే వాటిని రికార్డ్స్ నుంచి తొలగిస్తారు. అసదుద్దీన్ వాడిన వివాదాస్పద పదాల్ని లోక్ సభ రికార్డ్స్ లో నుంచి తొలగించే అవకాశం ఉంది. ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఎంపీలు గడ్డం వంశీ కృష్ణ, ధర్మపురి అరవింద్, రఘునందనరావు, కొండా విశ్వేశ్వరరెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. ఇక సురేశ్ షెట్కర్, ఈటల రాజేందర్, డీకే అరుణ, మల్లు రవి, కుందూరు రఘువీర్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. ఇక హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఉర్దూలో ప్రమాణం చేశారు. జై సమ్మక్క సారలమ్మ అని ఈటల రాజేందర్ నినాదం చేసారు. . జై లక్ష్మీ నర్సింహా స్వామి అని నినదించిన కిరణ్‌కుమార్ రెడ్డి. జై భద్రకాళి అని నినాదం చేసిన కడియం కావ్య. . జై తుల్జా భవాని అన్న బలరాం నాయక్,. జై భీం అని నినదించిన ఎంపీలు మల్లురవి, కావ్య, రఘురాంరెడ్డి. కాగా నిబంధనలు పరిశీలించి... రికార్డుల నుంచి తొలగించే విషయాన్ని పరిశీలిస్తానని సభాపతి స్థానంలో రాధామోహన్ సింగ్ సభ్యులకు సర్దిచెప్పారు. నిబంధనల ప్రకారం వ్యవహరిస్తానని ఆయన తెలిపారు.

# భవిష్యత్ బిఆర్ఎస్‌దే.. ఎవరూ తొందరపడకండి

(మొదటి తరువాయి)

ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.

# ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

(మొదటి తరువాయి)

విపక్షానికి అప్పగించాలన్న సంప్రదాయాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ ఆరోపించారు. ఇకపోతే సీనియార్టీ ప్రకారం సురేశ్ ప్రోటెం స్పీకర్ కావాల్సి ఉన్నా, అధికార ఎన్‌డిఎ కూటమి ఒడిషాకు చెందిన మరో సీనియర్ భర్తృహరిని ఎంపిక చేసింది. ఈ నిర్ణయంపై ఇండియా కూటమి ఆగ్రహంతో ఉంది. ఈ క్రమంలో కనీసం డప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది. డిప్యూటి పదవిని తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే సయోధ్య కుదరకపోవడంతో దేశ చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇప్పటికి వరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాగా 75 ఏళ్ళ దేశ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం ఇదే తొలిసారి కానుంది. తొలుత స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం అవుతుందని భావించారు. కానీ స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మెలిక పెట్టింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి సభ్యులతో జరిపిన చర్చల్లో.. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇస్తే స్పీకర్‌కి మద్దతు తెలుపుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ అనూహ్యంగా అభ్యర్థిని పోటీలో నిలిపింది. దీంతో స్పీకర్ పదవికి తొలిసారి పోటీ జరుగబోతున్నది. తొలిసారి ప్రతపక్ష అభ్యర్థిగా కొండికునాల్ సురేశ్ పోటీపడుతున్నారు. కాగా ఎన్ డిఏ అభ్యర్థిగా ఓమ్ బిర్లా పోటీపడుతున్నారు. నామినేషన్ల పక్రియ మధ్యాహ్నం 12.00 గంటలకు ముగిసింది. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తో మోడీ నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ విషయంలో ఓ అంగీకారానికి రాలేకపోయింది. దాంతో స్పీకర్ పదవికి పోటీ నెలకొంది. 18వ లోక్ సభ తొలి రోజు సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సహా 262 మంది కొత్తగా ఎన్నికయిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. కాగా మిగతా 281 మంది కొత్త ఎంపీలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. వారిలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ ఉన్నారు.స్పీకర్ ఎన్నిక బుధవారం జరుగనున్నది. ఇదిలావుండగా ఇండియా బ్లాక్ కు చెందిన ఎంపీలు పార్లమెంటు లోపల, వెలుపల 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అన్న నినాదాలతో, రాజ్యాంగం ప్రతులను పట్టుకుని నిరసన తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27 న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే పక్రియ కొనసాగనున్నది. వచ్చే వారం ఉభయ సభలలో

# నీట్‌అక్రమాలపై సిబిఐ దూకుడు

(మొదటి తరువాయి)

కేసుల దర్యాప్తునకు ఆదివారానికే పట్నా, గోధ్రాకు చేరుకున్న సీబీఐ ప్రత్యేక బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. పట్నాకు చేరుకున్న సీబీఐ బృందం.. కొద్దిరోజులుగా అక్కడ పేపర్ లీక్ కేసును అత్యంత సమర్థంగా దర్యాప్తు చేస్తున్న ఆర్థిక నేరాల విభాగం కార్యాలయానికి సోమవారం ఉదయం వెళ్లి కీలక వివరాలు సేకరించింది. ముమ్మర దర్యాప్తు చేసి ఇప్పటికే 18 మందిని అరెస్టు చేసిన ఈవోయు.. వారి మొబైల్ ఫోన్లను, సిమ్‌కార్డులను, ల్యాప్‌టాప్‌లను, పోస్ట్‌డేటెడ్ చెక్కులను, కాల్చేసిన నీట్ ప్రశ్నపత్రం అవశేషాలను స్వాధీనం చేసుకుంది. నీట్ అక్రమాలపై దర్యాప్తు బాధ్యతను సీబీఐకి బదిలీ చేస్తూ బిహార్ సర్కారు ఆదివారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో.. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నిందితులందరినీ విచారణ నిమిత్తం సీబీఐ బృందం ట్రాన్సిట్ రిమాండ్‌పై ఢిల్లీకి తీసుకెళ్లే అవకాశం ఉందని ఈవోయు అధికారి ఒకరు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితుడైన దానాపూర్ మునిసిపల్ కార్పొరేషన్ జూనియర్ ఇంజనీర్ సికందర్ ప్రసాద్ యాదవేందుపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు కూడా సీబీఐ నమోదు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. యాదవేందును ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించినట్టు ఆ అధికారి వెల్లడించారు. అతడికి క్రిమినల్ కార్యకలాపాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. 2012లో జూనియర్ ఇంజనీర్ కాక ముందు అతడు రాంచీలో కాంట్రాక్టర్‌గా పనిచేసేవాడు. గతంలో జరిగిన రూ.3 కోట్ల విలువైన ఎల్ఈడీ స్కామ్‌లో అతడికి జైలు శిక్ష పడింది‘ అని ఆ అధికారి వివరించారు. మరోవైపు.. గోధ్రాకు చేరుకున్న సీబీఐ బృందం స్థానిక పోలీసు అధికారులను కలిసి, నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి వివరాలు సేకరించినట్టు పంచమహల్ జిల్లా ఎస్పీ హిమాన్షు సోలంకి తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు తాము అన్ని విధాలుగా సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో గుజరాత్ పోలీసులు ఇప్పటిదాకా ఐదుగురిని అరెస్ట్ చేశారు. అక్కడి ఒక కేంద్రంలో పరీక్ష రాసే 27 మంది అభ్యర్థులతో వారు ఒప్పందం చేసుకున్నారు. దాని ప్రకారం.. వారు ప్రశ్నపత్రంలో తమకు తెలిసిన సమాధానాలు రాసి మిగతావాటిని వదిలిపెడితే, వాటికి వీరు సమాధానాలు రాస్తారు. ఇందుకోసం ఒక్కొక్క అభ్యర్థి నుంచి రూ.10 లక్షలు తీసుకున్నారు. ఈ మేరకు వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వారు సహకరించినప్పటికీ.. ఆ 27 మందిలో ముగ్గురు మాత్రమే నీట్‌ను క్లియర్ చేసినట్టు సమాచారం. ఇక.. మహారాష్ట్రలోనూ నీట్ అక్రమాలకు పాల్పడ్డ ఆరోపణలపై నాందేడ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు లాతూర్‌కు చెందిన జలీల్ ఖాన్ ఉమర్ ఖాన్ పఠాన్ అనే జిల్లా పరిషత్ స్కూల్ టీచర్‌ను అరెస్ట్ చేశారు. అతడితో పాటు లాతూరుకే చెందిన సంజయ్ తుకారామ్ జాధవ్ అనే టీచర్‌పైన, నాందేడ్‌కు చెందిన ఇరాన్నా మషన్జీ కొంగల్వావ్, ఢిల్లీకి చెందిన గంగాధర్ అనే ఇద్దరు వ్యక్తులపైన కేసు నమోదు చేశారు. జలీల్‌ఖాన్‌ను అరెస్ట్ చేసిన ఏటీఎస్ అధికారులు.. పరారీలో ఉన్న మిగతా ముగ్గురి కోసం గాలిస్తున్నారు. కాగా.. నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ పరీక్ష నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించిన రాజస్థాన్ హైకోర్టు.. ఆ పిటిషన్లపై స్పందన తెలపాలంటూ జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి, కేంద్రానికి నోటీసులు జారీ చేసింది.నియమించేందుకు ఇంటర్వ్యూలు చేస్తున్నారని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించారు.

# జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ అధినాయకత్వం బుజ్జగింపు

(మొదటి తరువాయి)

వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా, జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశఋూరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై అలకబూని.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటన చేసిన ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఏఐసీసీ ఏకంగా మంత్రి పదవి ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరూ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారని సమాచారం. మ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇరువురు నేతలు మంతనాలు కొనసాగించారు. ఇందులో భాగంగానే పార్టీ మంత్రి పదవిని ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ కూడా సుముఖంగా ఉంది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రంగంలోకి దిగారు. ఫోన్ చేసి మాట్లాడారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్లు రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని కోరుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై జీవన్‌రెడ్డి కినుక వహించిన విషయం తెలిసిందే.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

(మొదటి తరువాయి)



వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు, హెల్త్ కార్డు మంజూరు చేయడంతో పాటు జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు వీలైనంత త్వరలో కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న పత్రికల నిర్వహణకు యాజమాన్యాలకు ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.నూతన అక్రిడిటేషన్ కమిటీ లో ప్రతి జిల్లాలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం ప్రతినిధిని అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం జూలై 7న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్ల కరుణాకర్, చుక్క అశోక్ ,దుబ్బ నాగేష్ ,పెద్దింటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లెపాక కుమార్, రాష్ట్ర నాయకులు బొల్లె రాజన్న, ఒగ్గు సోమయ్య, బోట్ల సదానందం, కంబాలపల్లి రాములు, సూగూరి శ్రీనివాస్, కనుక రవి, మీసాల లింగయ్య,వేల్పుల మహేష్, గడ్డం నాగరాజు, బిర్రు కర్నాకర్, కత్తి వేణు,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు ఆంధ్ర ప్రదేశ్
# హోంమంత్రి అనిత పాదాభివందనం

**-హోం మంత్రిని దీవించిన మందకృష్ణ మాదిగ**

ప్రజా స్వేచ్ఛ- విజయవాడ ప్రతినిధి

జాతి బిడ్డ, ఆంధ్ర రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనిత జాతి పితకు పాదాభివందనం చేసింది.ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే తత్వం....మాదిగ ముద్దుబిడ్డ, ఫైటర్, తన వాగ్ధాటితో రాజకీయ ప్రత్యర్థుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచిన నాయకురాలు అనిత అక్క..ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపుడి అనిత ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విజయవాడలో అభినందించారు. శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి వంగలపుడి అనిత మాదిగ జాతిపిత మంద కృష్ణ మాదిగ పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.అనిత అక్క గొప్ప వ్యక్తిత్వానికి ఈ సంఘటన నిదర్శనం. గొప్ప రాజకీయ పరిణితికో నిదర్శనం.మాదిగ రాజకీయ



నాయకులు అనిత అక్క నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది.రాజకీయాలలో పదవులు రాగానే మాదిగ ప్రజాప్రతినిధులు వారి అధినేతలను సంతృప్తి పరచడానికి తమ జాతి మాతృ సంస్థ ఎమ్మార్పీఎస్ మీద విమర్శలు చేయడం, ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ పై మాట్లాడం ఇంతవరకు జరుగుతూ వచ్చాయి.ఇలాంటి కార్యక్రమాలు మానుకొని జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మాదిగ రాజకీయ వేత్తలు ఎమ్మార్పీఎస్ తో ముందుకు సాగాలని కోరుతున్నాం.మంద కృష్ణ మాదిగ విశాల సామాజిక మానవీయ దృక్పథం ఉన్న నాయకుడు.తన జాతి బిడ్డలు ఎక్కడ ఉన్న అత్యున్నత స్థాయిలో ఉండాలని కోరుకునే నాయకుడు. అందుకు తన శక్తి మేరకే కావల్సినంత సహాయ సహకారాలు అందించే నాయకుడు.తనపై విమర్శలు చేసిన,దూషించిన, నిందలు మోపిన, చివరికి అవమానించిన కూడా నా జాతి బిడ్డలే కదా అని ఏనాడు ఏ మాదిగ నాయకుడిని తిరిగి ఒక మాట కూడా అనలేదు.ఇన్ని చేసి మళ్ళీ తన వద్దకు వస్తే చిరునవ్వుతో పలకరించి అక్కున చేర్చుకునే గొప్ప మనసున్న నాయకుడు మంద కృష్ణ మాదిగ...ఇది ఈ నాటి మాదిగ తరం అర్థం చేసుకోవాలి.ఈ తరం మాదిగ రాజకీయ నాయకులైనా పాత వారి వలే కాకుండా జాతి గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని వుద్యమన్ని గౌరవిస్తూ నూతన విధానాలతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నాం.ఈ క్రమంలో హోం శాఖ మంత్రి అనిత అక్క ప్రవర్తించిన తీరు, ఇచ్చిన గౌరవం, చూపెట్టిన ఆత్మీయత, స్ఫూర్తి దాయకం.



తేదీ 25/06/2024 నాడు తాండూర్ court ఆవరణలో Bar Association నిర్మించుటకు Spl Judicial Magistrate Namala Ashok గారు అతని salary మొత్తం =ం. 50,000/- Cheque రూపంలో Donate చేయడం జరిగినది. Bar Association President Srinivas, Secretary Chandrashekar Reddy eTJÆTT Senior న్యాయవాది Srinivas Reddy గారి సమక్షంలో Cheque ఇవ్వడం జరిగినది. పై విషయము Senior న్యాయవాది Srinivas Reddy (Tandur ) గారు sri Namala Ashok గారికి కృతజ్ఞతలు తెలిపినారు

## యువకుడి ఆత్మహత్య యత్నం



మాదాపూర్ ప్రజా స్వేచ్ఛ

మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని కాపాడిన మాదాపూర్ పోలీసులు. మాదాపూర్ పర్వత్ నగర్ లో నివాసం ఉంటూ క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తున్న సాయి కిరణ్(23). ఆర్థిక ఇబ్బందులు తాళలేక సోమవారం దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్యకు సాయి కిరణ్ ప్రయత్నించాడు. అక్కడే ఉన్న పోలీసులు గమనించి యువకుడికి కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు యువకుడిని పోలీసులు అప్పగించారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

**-ఇష్టానుసారం అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యం**
**- విద్యాహక్కు చట్టం అమలును తుంగలో తొక్కిన ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు**
**-రకరకాల పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యం**
**-ప్రభుత్వ నియమాలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి**
**-పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్**

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట

పర్వతగిరి మండలం'లోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుంచి



విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై, విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని అట్టి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండలంలోని ఎస్ఎఫ్ఐ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..రకరకాల పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యం. విద్యా హక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద పిల్లలకు 25శాతం సీట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలు,స్టేషనరీ వస్తువుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు కుమార్, ప్రశాంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు ఎరువులను అరికట్టాలి

**-ఏఐకెఎంఎస్ తొర్రుర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న**

ప్రజా స్వేచ్ఛ- న్యూస్ తొర్రూర్

తొర్రుర్ మండల తాసిల్దార్ కి ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఊడుగుల లింగన్న మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ముందుగా పడటం చేత రైతులు ముందుగానే వ్యవసాయ పనులు మొదలుపెట్టారు కానీ కొన్ని నకిలీ విత్తనాలు ఎరువుల కంపెనీలు ఇదే అదునుగా భావించి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించటం



జరిగింది.ఇందుమూలంగా విత్తనాలు మొలకెత్తక పోవడం మొలకెత్తిన విత్తనాలు పంట పండక పోవడం చేత లక్షల్లో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు నష్టాల పాలై ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతుంది.అందుచేత ఈ సంవత్సరం అయినా ప్రభుత్వం నకిలీ విత్తనాలు ఎరువులను అరికట్టి ప్రభుత్వమే సబ్సిడీతో విత్తనాలు ఎరువులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే 2 లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలని పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి,సన్న,దొడ్డు రకం వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి,కనీస మద్దతు ధర ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడిస్యు జిల్లా నాయకులు గొడిశాల మనోజ్,పసినార వినయ్ నాయకులు ఎల్లయ్య,రాములు,దర్గయ్య,కొమరయ్య,తదితరులు పాల్గొన్నారు.

### మృతుడు పల్లపు మైసయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన ఎరుకల వెంకటేష్ గౌడ్



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినటువంటి పల్లపు మైసయ్య గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ 50 కిలోల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్ , దత్తాయపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొందయ్య పల్లపు వెంకటయ్య , మృతుని కుటుంబ సభ్యులు, పల్లపు మల్లయ్య పల్లపు కిష్టయ్య, మైసయ్య, రాములు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన



ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించుటకై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సులో స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ నామాల అశోక్ గారు విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ పినమోని శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ పి చంద్రశేఖర్ గారు, తాండూర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ కాశీనాథ్ గారు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బిజినెల్లి మల్లినాథ్ గారు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాశం రవికుమార్, అనిత గుప్తా సోఫియా, మరియు కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నేటి సమాజం



ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

నేటి సమాజం మనిషి మనసుకు మాయ మాటలు, మరుపుల ఆటలు, కళ్లకు కట్టిన కప్పులు,పొరపాట్లను పరచిన పరిపాలన,అతిలోక సౌందర్యం అవివేకం.మంచి చెడుల మధ్య మాటలు,మాటల మధ్య మనసులు, అర్థం లేని ఆలోచనలు ఆలోచనల మధ్య ఆవేశాలు. సాంకేతిక శక్తుల సవాళ్లు, సవాళ్లలో సాగుతున్న సమాజం, కనుసరించిన కలలు, కాలం గడచిన మధుర క్షణాలు. మరచిపోక మానవత్వం, మార్పు మేధస్సు మౌనమయ్యేను, తలచుకోక పాతముచ్చటలు, తాత్కాలిక తుఫానులకు అడ్డుకట్ట. నవీనత నడుమ నమ్మకం, నమ్మకానికి నిలువెత్తు మానవతా నేస్తం, వెలుగుతున్న వెలుగులు, మెలికల మీద మోసాల మీద మౌనమైన మనసులు. నేటి సమాజం, నిన్ను నేర్చుకున్న నేలొ మంచి చెడుల సమతుల్యం, స్నేహానికి నిలువెత్తు ప్రేమ.

### బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని
**రేణుక ఎల్లమ్మ తల్లి వద్ద 101 కొబ్బరికాయ కొట్టిన అందే అఖిల్**

ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి దక్కాలని కోరుతూ భువనగిరి మండలంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బీర్ల ఐలయ్య వీర అభిమాని ఆలేరు మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఆలేరు మండల సోషల్ మీడియా కన్వీనర్ అందే అఖిల్ నూట ఒక కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళు తున్నటువంటి బిసి బిడ్డ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని కోరుకున్నారు.

## 2007-2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము



**ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఎంఎస్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పుడు బోధించిన ప్రధానోపాధ్యాయులు కె మహాదేవ రెడ్డి, ఉపాధ్యాయులు డి వెంకన్న, నాగరాజు, నర్సయ్య లను సన్మానించారు. అనంతరం వారి బాల్యంలో పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల కార్యక్రమాన్ని తమ భుజస్కంధాలపై వేసుకుని ఘనంగా నిర్వహించిన కట్టెకోల జ్యోతి, సోలిపురం ఎలేంద్ర, కొండపల్లి రాజు, కావిడ మహేందర్ లకు ధన్యవాదాలు తెలిపిన తోటి సహవిద్యార్థులు.

## గ్రామ సింహాల బెడద నుండి కాపాడాలి

**-దుర్గం యాదమల్లు యాదవ్**

**ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజు పల్లి గ్రామంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు యాదవ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు.మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రామాల్లో మరియు పట్టణ ప్రాంతంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగి విచ్చలవిడిగా తిరుగుకుంటూ బీభత్సంగా వృద్ధులపైన చిన్న పిల్లల పైన మహిళలపై ఎవరిపై పడితే వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి మరి ముఖ్యంగా అయితే చిన్నపిల్లల పైన మాహా ఘోరంగా దాడి చేసి గాయపరిచి చంపిన సందర్భాలలో ఎందరో తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చాయి. మనం ఎన్నో చూస్తూనే ఉన్నాం. రైతులు గొల్ల కురుమలు



గొర్రెలను పెంచుకొని జీవనోపాధి పొందుతున్నటువంటి గొర్రెల మందల పైన పగలనక రాత్రి అనక ఎప్పుడు పడితే అప్పుడు దాడి చేసి గొర్రెలను చంపి తింటున్నాయి. ఒక్కో సంఘటనలో ఒక్కో రైతుకు 50 నుంచి 100 గొర్రెల పైన దాడి చేసి చంపడం జరుగుతుంది. తద్వారా ఆ యొక్క రైతులు జీవనోపాధి కరువై నష్టపోయి ఎక్కడ దిక్కుదోచని స్థితిలో ఎన్నో కుటుంబాలు ఆగమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ యొక్క సంఘటనలు ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో మండలంలో ఏదో ఒక గ్రామంలో జరుగుతూనే ఉన్నాయి. ఈ యొక్క సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా దయచేసి సంబంధిత అధికారులు మరియు పంచాయతీరాజ్ శాఖ సంబంధిత అధికారులు తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పీటీసీలు ప్రజాప్రతినిధులు అందరూ ఆలోచించి మంచి మనసుతో తమ తమ నియోజకవర్గ ఎమ్మెల్యేల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ యొక్క కుక్కల సమస్యను నిర్మూలించే ప్రక్రియను కుక్కలను పారద్రోలే చర్య చేపట్టి ( కుక్కల పెంపకదారులకు శిక్షణ ఇస్తరో వార్నింగ్ ఇస్తారో) ఏదో ఒక విధంగా ఈ యొక్క కుక్కల బెడదను నుంచి ఎలాగైనా సరే ప్రజలను రక్షించాలని కోరుచున్నామని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు దుర్గం యాదమల్లు యాదవ్ తెలిపారు.

## జులై 7న వరంగల్లో జరిగే 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి ఎంఆర్పీఎస్

**తరంగాలు ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రపంచంలో ఆత్మగౌరవ,అస్తిత్వ ఉద్యమాలకు బాటలు వేసిన ఉద్యమమే దండోరా ఉద్యమం.3 దశాబ్దాలు తన జాతితో పాటు సమాజ శ్రేయస్సు కోసం ఉద్యమాలు నిర్మిస్తున్న ఏకైక ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం అని అన్నారు.భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు షెడ్యూల్ కులాలలోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం అమలు పరచాలని మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి జూలై 07నాటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. ఎమ్మార్పీస్ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని



వర్గాల ప్రజా సమస్యల మీదపోరాటాలు చేసిన ఉద్యమం అంతేకాకుండా వృద్ధుల , వితంతువుల పెన్షన్ల కోసం మరియు వికలాంగుల పెన్షన్లు పెంపు కోసం అలాగే గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసినపోరాటమే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు. తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే నూతనంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జులై 7 నాటికి ఎమ్మార్పీస్ శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను పూర్తిచేసుకుని నల్ల షర్టు బ్లాక్ పాయింట్తో డ్రెస్ కోడ్ తో జూలై 7న వరంగల్లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా మాదిగ పల్లెలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ వరంగల్ కేంద్రానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,సాయి మాదిగ, లక్ష్మీ నారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో బీర్లఐలయ్యని మంత్రిగా ప్రకటించాలని కొబ్బరికాయల అర్పణ





**ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజపేట శివాలయంలో శ్రీ పంచముఖ హనుమాన్ స్వామి వారికి కొబ్బరికాయల అర్పణతో మొక్కిన రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అన్నీ గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బీర్ల ఐలయ్య అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## తుక్కాపురం పాల సంఘం చైర్మన్ గా నోముల వెంకటయ్య



**ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పాల సంఘం ఎన్నికల్లో నోముల వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం డైరెక్టర్లుగా ఎర్కల వెంకటేష్, షేనిగారం శ్రీనివాస్, బడిక సత్తయ్య, పొన్నగాని వెంకటేశ్వర్లు, ఎస్ అశోక్, బి శ్రీశైలం, ఎస్ రమేష్, ఎన్ సిద్దయ్య, ఎం యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సి కిషన్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

**-టి.జే.యు మండల అధ్యక్షులు సురారపు నరేష్ డిమాండ్**

**ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ



హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణికి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని హరికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు చిలుకూరి మోహన్, పొన్నగని యాదగిరి ఆవుల సురేందర్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-హైద్రాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిర్వహించిన రైతు నేస్తం**
**విడియో కాన్ఫరెన్స్ లో వర్ధన్నపేట రైతు వేదిక నుండి పాల్గొన్న కలెక్టర్.**

**వరంగల్/వర్ధన్నపేట బ్యూరో ప్రజా స్వేచ్ఛ**

రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరుగా రైతుల వద్దకు వెళ్లి పంట సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలనే ఆలోచనతోనే రైతు నేస్తానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ నేపధ్యంలోనే రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు.వర్ధన్నపేట కేంద్రంలోని రైతు వేదిక నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్ తో కలిసి





హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగు రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు, రైతులు వ్యవసాయ రంగంతో పాటు అనుబంధంగా చేపలు పాడి పశువుల పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన అలవాట్లు, విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. పంటల బీమా ద్వారా రైతులకు మొక్క నాటిన నాటి నుండి కోత కోసుకునే వరకు మధ్య కాలంలో ఏదైనా విపత్తు జరిగితే పెట్టుబడి అందుతుందని అన్నారు. శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా సలహాలు తీసుకుని కొత్త పొగడాలు పద్ధతులు తెలుసుకొని తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం అర్జించే విధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకుని పంటలు పండించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతు భరోసాకు సంబంధించి రైతుల నుండి సూచనలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్,వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

అక్రమంగా తీసుకున్న తరలిస్తున్న ట్రాక్టర్ ను వలిగొండ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే విశ్వసనీయ సమాచారం మేరకు లింగరాజు పల్లి గ్రామ శివారులోని మూసి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అన్న సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్ళగా ఇసుక నింపిన ట్రాక్టర్ కనపడడంతో పట్టుకున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లింగరాజు పల్లి గ్రామానికి చెందిన బొడిగె మైసయ్యగా గుర్తించి ట్రాక్టర్,ట్రాలీ నీ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తుజరుపుతున్నామని వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ తెలియజేశారు.

# పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడి కేంద్రాల అభివృది

**-రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ..**
**-జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి...**
**-జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి**







వరంగల్ జిల్లా బ్యూరో ప్రజా స్వేచ్ఛ-
పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు.మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి లతో కలిసి పాల్గొన్నారు.పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు.గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు

# భూ సమస్యలు పరిష్కారం అయ్యేనా!!

**-కొత్త రెవెన్యూ చట్టం అమలు సాధ్యమేనా!!**
**-దగా చేసిన ధరణి,!!**

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్
తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను వెంటనే ఆగ మేఘాల మీద పరిష్కరిస్తామని ఒక సెంటు భూమి కూడా తేడా లేకుండా రైతుల మధ్య గొడవ లేకుండా శాటిలైట్ సర్వే ద్వారా భూ సర్వే ను చేపడుతున్నామని అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రకటనలు హామీలకే పరిమితమయ్యాడు,ఏ ఒక్క సమస్య కూడా గత ప్రభుత్వ హాయంలో పరిష్కారం కాలేదని రైతులు అంటున్నారు.ధరణి పోర్టల్ తీసుకొచ్చిన ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ధరణి దగా చేసిందని విమర్శలు వస్తున్నాయి.అంతేకాక ఆర్ ,ఓ ,ఆర్ చట్టాన్ని రద్దు చేస్తూ ఆర్డిఓ రెవెన్యూ కోర్టు కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న లక్షలాది భూ తగాదాలను రెవెన్యూ కోర్టులను రద్దు చేసింది.వెంటనే గత ప్రభుత్వం 2020 సంవత్సరంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ట్రిబునల్ కోర్టులను ఏర్పాటు చేసి ఎక్కడ కూడా భూతగాదాలు లేకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయా జిల్లాలోని జిల్లా కలెక్టర్లు ట్రిబునల్ కోర్టుల్లో కేసులు పరిష్కరించకుండా తూతూ మంత్రంగా మొక్కుబడిగా కేసులు నడిపించి వాదులకు ప్రతి వాదులకు, ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా వాదోపవాదాలు వినకుండా రికార్డులను పరిశీలించి ఏకపక్షంగా తీర్పులు చెప్పడం జరిగింది,ఎక్కువ శాతం కేసులు సివిల్ కోర్టుకు వెళ్ళమని ట్రిబినల్ ఆర్డర్ జారీ చేసింది.ఈ తతంగం వ్యవహారం ఎంతవరకు సమంజసము ఈ విషయం పట్ల గత ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది, దీనివల్ల గత టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. అంతేకాక భూముల తగాదాలు గెట్లు,బాట పంచాయతీలు ఈ రాష్ట్రంలో రైతులను పట్టిపీడిస్తున్నాయి.అయినా కూడా గత ప్రభుత్వం శాటిలైట్ సర్వే ద్వారా లేకుండా ఒక్క సెంటు భూమి కూడా తేడా లేకుండా అక్షాంశాలు రేఖాంశాల పేరుతోనా కొలతలు సర్వే చేస్తామని చెప్పి అందుకోసం 300 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఎక్కడ కూడా శాటిలైట్ సర్వే భూముల సర్వే జరగలేదు, దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల కాలం గడిచినా భూములను రీ సర్వే చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి.గత సంగతి ఆ విధంగా ఉన్నప్పటికీ మళ్లీ ఇటీవల నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మధ్యకాలంలో రైతు ప్రభుత్వంగా ప్రజాపాలన ప్రజల ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ 2 లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసనిధులు ఎకరాకు 7500 చెల్లిస్తామని చెప్పిన



**తరిగొప్పుల మహేందర్ తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ జడ్జి**

ప్రభుత్వం ఈ మధ్యకాలంలో గత ప్రభుత్వం అవలంబించిన రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి ధరణి పోర్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ భూ తగాదాలు లేకుండా భూ సర్వే శాటిలైట్ సర్వే చేస్తామని చెప్పినప్పటికీ రైతాంగం నమ్మలేకపోతున్నారు.అంతేకాక ఈ రాష్ట్రంలో రెవెన్యూ కోర్టులు రద్దుచేసిన గత ప్రభుత్వం ట్రిబ్యునల్ కోర్టులను ఏర్పాటు చేసి న్యాయం చేయలేదు.మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ట్రిబ్యునల్ కోర్టుల పేరుతో ముందుకు వస్తుంది.2020 సంవత్సరం ఆర్,ఓ,ఆర్ చట్టాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది.పాత చట్టం లో సమస్యలు పరిష్కారం కాలేదు కాబట్టి కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడానికి 2024 ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా రూపకల్పనలో రాష్ట్ర మంత్రివర్గం అధికారులు అడుగులు ముందుకేస్తున్నారు.గత ప్రభుత్వంలో ట్రిబ్యునల్ కోర్టులో స్పష్టత లేదని భావించి భూ తగాదాలు ఇప్పటికి దర్శనమిస్తున్నాయని కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలోని 18 లక్షల ఎకరాల భూములు పార్ట్ బి లో ఉన్నాయని 9 లక్షల సదా బైనమాలు,పెండింగ్లో ఉన్నాయని పట్టా భూములతో పాటు అసైన్డ్ భూములు,మిస్సింగ్ సర్వే నెంబర్లు ఇనాం భూములు పెండింగ్ లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది.అందుకే 2020 ఆర్, ఓ ఆర్ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త రెవెన్యూ చట్టానికి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని 24 లక్షల ఎకరాల భూములు రైతులు సాగుకు నోచుకోలేకపోతున్నారు. వీటితోపాటు ధరణి పోర్టల్లో సమస్యలను కూడా పరిష్కరించే దిశగా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది.కానీ గత ప్రభుత్వ హయాంలో 9 సంవత్సరాల కాలం పాటు చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత కాలంలో రైతాంగ సమస్యలు తగాదాలు ధరణి పోర్టలో నెలకొన్న సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అసైన్డ్ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయి. మరికొంతమంది పేద రైతులు తెలిసి తెలవక అసైన్డ్ భూములను కొనుగోలు చేశారు.ఎలాంటి భూమి లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం వెంటనే అసైన్డ్ భూములపైన యాజమాన్య హక్కులు కల్పించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద రైతులు భూమి కొనుగోలు చేస్తే వాళ్ళ పేరుమీద పట్టాలు జారీ చేస్తామని అసైన్డ్ భూములపై పూర్తి అధికారాలు కల్పిస్తామని చెప్పిన విషయం కూడా రైతులు గుర్తుచేస్తున్నారు.చెప్పడం వరకే గత ప్రభుత్వం పనితీరు,కానీ అమలు కాలేదు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తక్షణమే కొత్త రెవెన్యూ చట్టం తీసుకురావడానికి వేగవంతంగా అడుగులు ముందుకేస్తుంది. కాలయాపన చేయకుండా అమలు చేయాలని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వీటితోపాటు భూముల సర్వే శాటిలైట్ సర్వేను వెంటనే చేపట్టాలని కోరుతూ..ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులు ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే విధంగా లేకుండా గత ప్రభుత్వాన్ని కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన పాలన అందించాలని మాయమాటలతో కాలం గడుపుకునే పద్ధతి ఉపసంహరించుకోవాలని రైతులు కోరుతున్నారు.ఎప్పుడు భూ సమస్యలు పరిష్కారమవుతాయో ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.ధరణి పోర్టల్ పూర్తిగా రద్దు చేయాలని వెంటనే 2024 కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించాలని అప్పుడే ప్రభుత్వం పైన విశ్వాసం కలుగుతుందని అంటున్నారు. రాష్ట్రంలోని రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయాలలో జిల్లా కేంద్రంలోని భూముల సర్వేకు సంబంధించిన ల్యాండ్ సర్వే రికార్డు అధికారుల దగ్గర ఎలాంటి సర్వేకు సంబంధించిన టిఫన్,గ్రామ నక్ష, నక్కలు దొరకపోవడం దారుణం అదేవిధంగా రెవెన్యూ కార్యాలయాలలో కూడా పాత పహానిలు ఆర్ఓఆర్ పుస్తకాలు, 1 బి,కాస్త్ర పహాని,అందుబాటులో లేకపోవడమే రెవెన్యూ అవినీతికి నిదర్శనం విషయపైన ప్రభుత్వం రెవెన్యూ కార్యాలయంలోని పత్రాలను జిల్లా కేంద్రంలోని సర్వే అధికారుల దగ్గర ల్యాండ్ రికార్డ్ సంబంధించిన భూముల సర్వే మ్యాపులు పైన విచారణ జరిపించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు,చట్టాలు మార్చడం క్యాబినెట్ ఉపసంఘం పేరుతోనా ఈ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఈ రాష్ట్రంలోని వ్యవసాయ భూములతో పాటు అసైన్డ్ భూములు,ఇనాం భూములు,పట్టా భూముల సమస్యతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చిత్తశుద్ధితో పనిచేసే పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు,అంతేకాక వ్యవసాయ భూముల సర్వే చెయ్యక గత 75 సంవత్సరాల కాలం నుంచి భూముల పంచాయతీలు హద్దులు,గేట్లు, బాట,తదితర సమస్యలను శాటిలైట్ సర్వే ద్వారా వెంటనే పూర్తి చేయాలని రైతుల కోరుతున్నారు,ఈ విషయం పైన ముఖ్యమంత్రి తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో స్వయంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేయడానికి రైతులు ముందుకు వస్తున్నట్లు తెలుస్తుంది,

## అక్రమంగా నిల్వ చేసిన భారీ మట్టి డంప్ ను సీజ్ చేసిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి





ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో గతవారం రోజుల నుండి కాసనోని కుంట నుండి జెసిబిల సహాయంతో 70 ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా సుమారుగా 2000 ట్రిప్పుల మట్టిని సర్వే నెంబర్ 624 లో డంపు నిల్వ చేసిన మట్టిని వలిగొండ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తన రెవెన్యూ సిబ్బందితో ఇరిగేషన్ అధికారులు మట్టిని పంచనామ నిర్వహించి సీజ్ చేశారు.ఈ సందర్భంగాతహసిల్దార్ మాట్లాడుతూఅధికారులతో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళలో జెసిబిల సహాయంతో రాత్రిపూట ట్రాక్టర్లతో మట్టిని నిలువ చేయడంతో స్థానికుల సమాచారం మేరకు మట్టిని సీజ్ చేయడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు. వారి వెంట ఆర్ఐలు మనోహర్,కరుణాకర్, ఇరిగేషన్ ఈఈ శిల్ప సిబ్బంది వీఆర్ఏ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.


## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన భాజపా నాయకులు



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమరం గ్రామంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచకొండ క్రిష్ణ,ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి,కార్యదర్శి మందుల నాగరాజు, బర్ల మల్లేశం,జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి లక్ష్మి,గ్రామ అధ్యక్షుడు పాటి వెంకట్ రెడ్డి,మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాటి వీరారెడ్డి,పాటి అంజిరెడ్డి,కీసరి లక్ష్మారెడ్డి,పడమటి శంకర్ రెడ్డి,పడమటి మహేందర్ రెడ్డి, పడమటి అనంతరెడ్డి, పడమటివిజయభాస్కర్ రెడ్డి,దండం అనంతరెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, కీర్తి నరసింహ, కీర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


## తంబు దయాకర్ రెడ్డిని కలిసిన నాగపూర్ టు అమరావతి రోడ్డు బాధితులు

**-తమ బాధను వెళ్ళబుచ్చిన రైతులు**
**-న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి, తంబు దయాకర్ రెడ్డి**



ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం జిల్లా బ్యూరో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మంలోని క్యాంప్ ఆఫీసులో నాగపూర్ టు అమరావతి రోడ్డు బాధిత రైతులు మంగళగూడెం, తీర్దాల, కామంచికల్ తదితర రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ని కలిసి రైతులుకష్టాలను వివరించారు.రోడ్డు వెంట సర్వీస్ రోడ్లని ఏర్పాటు చేయాలని అది తీర్థాలనుండి కోదూమూరు వరకు ఏర్పాటు చేయాలని, ప్రతి డొంక రోడ్డు వద్ద అండర్ పాస్ లు ఏర్పాటు చేయాలని. నష్టపరిహారాన్ని ఓపెన్ మార్కెట్ రేట్ ప్రకారం ఇప్పించాలి అని కోరారు. తర్వాత దీనిపై స్పందించిన దయాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో సంప్రదించి రైతులకు న్యాయం జరిగేటట్లు చూస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బోజెడ్ల వెంకటయ్య,వీరెల్లి ప్రసాద్, కొప్పుల నాగేశ్వరావు, రాయల నాగేశ్వరరావు, రైతులు పాలుగొన్నారు.

## ఎంపీ బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈశ్వర్ సింగ్



ప్రజా స్వేచ్ఛ- /హన్మకొండ ప్రతినిధి
మహబూబాబాద్ ఎంపీగా ఎన్నికై పార్లమెంట్లో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన అన్న బలరాం నాయక్ ను ప్రమాణ స్వీకార అనంతరం వెస్టన్ కోర్టులో మర్యాదపూర్వకంగా బలరాం అన్నను కలిసిన పోరిక ఈశ్వర్ సింగ్ ఈ కార్యక్రమంలో ఈశ్వర్ సింగ్ తోపాటు యోహాను,గుణవంతు నాయక్,మాజీ సర్పంచ్ భూక్య పాపా నాయక్,శివ తండా సర్పంచ్,కురసంగా వెంకటేష్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లతో పాటు తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ ప్రమాణ స్వీకారం

**-హాజరు అయిన సీఎం రేవంత్ , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం: ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి.. రాష్ట్రంలోనే భారీ మెజారిటీతో రెండో స్థానంలో నిలిచిన విషయం విదితమే. తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.రఘు రాం రెడ్డి తో పాటు తెలంగాణ నుంచి గెలిచిన మరో ఏడుగురు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఇతర మంత్రులు, ముఖ్యనాయకులు హాజరయ్యా రు హాజరయ్యారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కూడా తరలివెళ్లారు.

## పుల్లయ్యను పరామర్శించినకాంగ్రెస్ నేత పరికపల్లి

**- ఆర్థిక సాయం అందజేత**

**-ప్రజాసేవలో ముందుంటా..!**



ప్రజా స్వేచ్ఛ- /కొణిజర్ల కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మద్రి పుల్లయ్య ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ... ఆధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీనిచ్చి నాకు పదవి ఉన్న లేకున్నా ప్రజల్లోనే ఉంటానని మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని ప్రజా సేవ చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి చిన్న గురవయ్య, తలారి చందు, కొప్పుల తిరుపయ్య, కొప్పుల వెంకన్న, దాసరి వెంకటి, గోపయ్య, తిరుపతి రావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### మారకద్రవ్యాల దుర్వినియోగం

## అక్రమ రవాణా వ్యతిరేక ర్యాలీ

**-సిపి సునీల్ దత్**



ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు.జూన్ 26 బుధవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలలో ప్రజలు, యువకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అధిక సంఖ్యలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## బాధితుడికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు పరామర్శ



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట

ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన గొట్టేముక్కుల సంపత్ ముదిరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండ శ్రీనివాస పిన్సికిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదివారం ఆసుపత్రికి వెళ్లి సంపత్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,ఎస్సీ సెల్ యాకారా సాంబయ్య, చెవ్వ సమ్మయ్య, పెసరు రమేష్, బాబు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి" పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**






వరంగల్ జిల్లా బ్యూరో ప్రజా స్వేచ్ఛ

మహిళా శక్తి" పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని,ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందజేయడంతో పాటు, ఎస్ హెచ్ జి మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు..

మహిళలకు ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు.మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి 9 వేల 13 మంది మహిళా సంఘాల సభ్యులకు 93 కోట్ల 80 లక్షల రూపాయల విలువ గల కార్యాచరణ ప్రణాళికను చేపట్టడం జరుగుతుందని, మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అండగా నిలబడాలని తెలియజేస్తూ మహిళా శక్తి పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగా గుర్తించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యాదేవి, అదనపు డిఆర్డీఓ రేణుక, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహా మూర్తి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, ఈడీ ఎం రాజ్కుమార్, డైరీ, పశు సంవర్ధక శాఖ, డిపి ఎం, ఎస్బిఐ, ఫుడ్ సేఫ్టీ, రెడ్కో, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు50శాతం రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తర్వును జారీ చేయించింది టీజేయూ

ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగేని టీ జే యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చి పరిస్థితులను కలెక్టర్ కి వివరించిన మొట్ట మొదటి యూనియన్ టీ జే యూ అని అన్నారు జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రభుత్వం జీవో జారీ చేసిన సందర్భంగా ప్రభుత్వ పెద్దలకు , అధికారులకు ధన్యవాదాలు తెలిపారు .



టీ జే యూ ఆత్మకూరు(ఎం) మండల కమిటీ హర్షం

జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ జర్నలిస్టుల సంక్షేమమే తన ఊపిరిగా భావిస్తూ అందరికి నిత్యం అందుబాటులో ఉంటున్న టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాకి మండల కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు . జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలలో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట



వర్ధన్నపేట మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల స్థితిగతులను, తరగతి గదులు, విద్యార్థుల భోజనశాలను పరిశీలించి బాలికలకు మరింత మెరుగైన విద్యను అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఎమ్మెల్యే తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే పదవ తరగతి బాలికలతో మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గంలో పయనిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి రాబోయే బావి భారత పౌరులుగా నిలవాలని అన్నారు. బాగా చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఒకసారి పరీక్షలలో తప్పితే మరల ప్రయత్నించాలి అంతేకానీ ఆత్మహత్యల దృశ్య పోవద్దని తెలియజేసి ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడుచుకొని తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబ్బిడి రాజిరెడ్డి,మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట, పర్వతగిరి,ఐనవోలు,ఖిలా వరంగల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది అర్హులైన లబ్ధిదారులకు 63 లక్షల 7 వేల 308 రూపాయల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ,తహశీల్దార్ విజయ్ సాగర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఐనవోలు మండల అధ్యక్షులు మహేష్ గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డిబి, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, ఆర్ ఐ కృష్ణ స్వామి,వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, ఖిలా వరంగల్ మండలాల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎమ్మార్వో,అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన మున్సిపల్ కార్మికుని
# కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ డిమాండ్**
**-మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.**

ప్రజా స్వేచ్ఛ- న్యూస్ తొర్రూర్అనారోగ్యంతో మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.తొర్రూరు పురపాలక సంఘం కార్యాలయంలో గత 20 సంవత్సరంల నుండి అనేక సేవలందించిన మంగళపల్లి బూడిద శ్రీను సోమవారం



సాయంత్రం మృతి చెందడం జరిగింది. మంగళవారం మృతుని కుటుంబానికి సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూడిద శీను కుటుంబానికి ఎల్లవేళలా సిఐటియు అండగా ఉంటుందని వారు అన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఈపీఎఫ్ నుండి రావాల్సిన 10 లక్షల అమౌంట్ వచ్చే విధంగా చూస్తామని శీను భార్యకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకట్రాం నరసయ్య. సిఐటియు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్. మోతే శంకర్. వెంకన్న. ప్రశాంత్. యాకయ్య. సూరి. తదితరులు పాల్గొన్నారు

## అనుమతి లేని పాఠశాలలను ప్రకటించి
# విద్య దోపిడిని అరికట్టాలి

**-యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్**

ప్రజా స్వేచ్ఛ- /హన్మకొండ ప్రతినిధిఈరోజు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ )హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనుమతి లేని పాఠశాలలను ప్రకటించాలని విద్యా వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తక్షణమే జిల్లా వ్యాప్తంగా అనుమతి లేని పాఠశాలలను ప్రకటించాలని అలాగే విద్యా వ్యాపారం చేస్తున్న స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు బైటాయించి దాదాపు గంటసేపు ధర్నా చేసిన అనంతరం డీఈవో కు వినతిపత్రం అందించడం జరిగింది.అనంతరం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్ని అనుమతి లేని పాఠశాలలు ఉన్నాయో తెలియక




విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విద్యా సంవత్సరం ప్రారంభమై 14 రోజులు గడుస్తున్న విద్యాధికారులు గుర్తింపు పొందిన పాఠశాలలను ప్రకటించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు పాఠశాలలో బుక్స్ నోట్స్ యూనిఫామ్స్ తదితర సామాగ్రి అమ్మకూడదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ యజమాన్యాలు పెడచెవిన పెట్టి వేలాది రూపాయలకు అమ్ముతున్న విద్యాధికారులు ఒక్క స్కూలుపై చర్యలు తీసుకున్న పాపన్న పోలేదని మండిపడ్డారు.అధికారులు యజమాన్యాలకు అమ్ముడు పోవడం వలన యజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ యజమాన్యాలకు వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు.యజమాన్యాలు సొంతంగా ముద్రించుకొని అమ్మడం, అలాగే విద్యాధికారులు ప్రత్యక్షంగా యజమాన్యాలకు అమ్ముడుపోయినట్టుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు మండల విద్యాధికారులపై డీఈవో విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే నోట్ బుక్స్ యూనిఫామ్ అమ్ముతున్న స్కూలు గుర్తించి తక్షణమే వారిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో నగర కార్యదర్శి బాలగోని రాకేష్ నాయకులు మహేష్,రాజేష్,మహేష్,వెంకటేష్, రంజిత్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ప్రజలు జాగ్రత్త వహించాలి

**-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**-దోమలకు అవకాశం ఇవ్వొద్దు**
**-ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి**

ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం వర్షాకాలం వ్యాధులు ముసిరే సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంటూ కనీస జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్నికాపాడుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం అప్రమత్తంగాఉండాలని ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ



మార్పులు సంభవించి, సీజనల్ వ్యాధులు వేగంగా ముసురు తాయని పేర్కొన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కుని,తీసుకునే ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించా లన్నారు. నివశిస్తున్న ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచు కుంటూ చుట్టుపక్కల ఎక్కడా మురుగునీరు నిల్వ □ కుండా చూసుకోవాలని కోరారు. బాక్టీరియా, వైరస్ లు, ఫంగస్,దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ . వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటినే తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నామ నాగేశ్వరరావు ప్రజలను

# మానవత్వం చాటుకున్న వర్ధన్నపేట పోలీసులు





ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వ్యక్తికి సహాయం చేసి ఆసుపత్రికి పంపించి వర్ధన్నపేట పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే దినేష్ నారాయణ అనే వలస వ్యాపారి తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వెనుక నుండి ఓ కారు బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ సిబ్బంది తో కలిసి గాయాలతో రోడ్డుపై పడి ఉన్న ఆ యువకుడ్ని హక్కున చేర్చుకున్నారు.వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించి వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు.రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి పట్ల పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయంగా మారింది.

## మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా క్షేత్రస్థాయి సర్వే

**-సర్వేను ప్రారంభించిన ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ రావు**



ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
జిల్లాలో గత సంవత్సరంలో పంటలు వేయని భూములకు సంబంధించి, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయి సర్వే ను మంగళవారం నుండి ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల తో కలిసి, కూసుమంచి మండల కేంద్రం, కూసుమంచి క్లస్టర్ లో చేపడుతున్న సర్వే ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వ్యవసాయ భూముల సర్వే ను వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సంస్థ కు చెందిన అధికారులచే చేపట్టి , ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని అన్నారు. జిల్లాలో ఎంపిక చేయబడిన సర్వే నెంబర్లతో ఇట్టి సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట
వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన నూతనగంటి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరబోయిన రాజు,ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాకేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్లు బక్కతట్ల లింగరాజు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో బరువుల మేళ



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వరంగల్
ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సుసెక్టార్ 41 డివిజన్ మాలవాడ అంగన్వాడి కేంద్రం లో 20వ తారీకు నుంచి జూన్ 30వ తారీకు వరకు జరుగుతున్న పిల్లల బరువుల మేళ కార్యక్రమం సందర్భంగా ఐసిడిఎస్ వరంగల్ సిడిపిఓ విశ్వజ 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల బరువులు, ఎత్తులు చూడటం జరిగింది.ఈ సందర్భంగా సిడిపిఓ తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రతి నెల అంగన్వాడి కేంద్రాలకు పిల్లల్ని తీసుకువచ్చి ఎత్తులు,బరువులు చూసుకోవాలని ,పిల్లలు వారి వయసుకు తగ్గ బరువు ,వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగిన బరువు సాధారణ స్థితిలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బత్తిని రమాదేవి, అంగన్వాడి టీచర్లు జ్యోతి రాణి ,వినీత, ఆయా మమత, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా స్థావరం పై పోలీసుల దాడి



జిన్నారం ప్రజా స్వేచ్ఛ
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడియా బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఓ గుట్కా స్థావరంపై పోలీసులు దాడి చేసి సుమారు 8 లక్షల రూపాయల విలువ చేసే గుట్కా స్వాధీనం చేసుకొని దత్తు అనే నిర్వాహకుడి పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు

## జిహెచ్ఎంసి అధికారులచే సమీక్ష సమావేశం

### -.ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ

ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల మీద మరియు చెయాల్సిన పలు అంశాలపై ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జీ.హెచ్.ఏం.సీ.అధికారులచే కలిసి తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని అన్నీ డ్రైన్స్ నందు పేరుకుపోయిన సీల్ట్ తీయించాలని తెలిపారు.గత కొన్ని రోజుల క్రితం జీ.హెచ్.ఏం.సీ.చీఫ్ ఇంజనీర్ జియాఉద్దీన్ ని కలిసి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వారికి వివరించడం జరిగింది.కావున మీరు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనులు చేపట్టాలని సూచించారు.అలాగే అట్టి పనుల విషయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.గతంలో నిర్మించిన ఎస్.ఎన్.డి.పీ.మరియు బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మాణ పనులు చాలా సత్ఫలితాలు ఇచ్చాయి అని తెలిపారు.ప్రధాన సమస్యలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.అలాగే వరదనీటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు.మరియు నూతన రోడ్లు,డ్రైన్స్ నిర్మాణ పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని పనులు చేయాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో అధికారులు రమేష్ బాబు,దామోదర్ రెడ్డి,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ పి ఎస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





జగిత్యాల ప్రజా స్వేచ్ఛ-

ఓజగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. జగిత్యాల పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. టౌన్ పరిసరాలు ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్ , టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఖమ్మం మున్సిపల్ కమిషనర్




గట్టయ్య సెంటర్/ ప్రజా స్వేచ్ఛ-

ఖమ్మం మహానగరపాలక సంస్థ కమిషనర్ గా అభిషేక్ ఆగస్త్య (ఐఏఎస్) మంగళవారం నాడు బాధ్యతలు చేపట్టారు. మేయర్ నీరజను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషిచేసి అభివృద్ధి చేయాలని, మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె ఆయనను కోరారు. ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పనిచేసి, బదిలీపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు . గత కొన్ని నెలలుగా వివిధ ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉండటం వలన ఖమ్మం పట్టణంలో అభివృద్ధి కుంటు పడింది. ఇప్పటినుండి నగరాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి





**-హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను పేషంట్ లకు అందుబాటులో ఉంచాలి:**

**-నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించిన ఏ ఐ వై ఎఫ్ ప్రతినిధి బృందం:**

**-ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్**



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ-

హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను పేషంట్ లకు అందుబాటులో ఉంచాలని,కొరతగా ఉన్న డాక్టర్లు, నర్సులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఏరియా ఆసుపత్రిని ఏ ఐ వై ఎఫ్ ప్రతినిధి బృందం పలు అంశాలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల డయాగ్నోసిస్ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను బాధ్యతతో అందించాలని వారు డిమాండ్ చేశారు. నాంపల్లి ఏరియా ఆసుపత్రిలో గత ఐదు రోజులుగా రక్త పరీక్ష సేవలు ఆన్లైన్ ఎర్రర్ కారణంగా అందుబాటులో లేవని,దీని వలన పేషంట్ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదరు ఆసుపత్రిలో మందుల కొరత ఉందని, మరుగుదొడ్లు సరిగా లేవని,మరుగుదొడ్లకు సూచిక బోర్డ్ లేవని, ఆసుపత్రి ఔట్ పేషెంట్ వార్డ్ పై కప్పు పెచ్చులు ఊడి పడ్డాయని, సత్వరమే మరమ్మతులు చేయాలని, లేదా నూతన భవనాన్ని నిర్మించాలని, బాలింతలకు క్రిత ప్రభుత్వం లో ఇచ్చిన కిట్లను ఇవ్వడం లేదన్నారు. ఆ కిట్లను మరల పునరుద్ధరణ చేసి అందరికీ ఇవ్వాలని, ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి ఆవరణలో అపరిశుభ్రంగా చెత్తా చెదారాలతో ఉన్నదని సర్వేలో పొందుపరిచామని వారు



తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని పర్మనెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా ఆసుపత్రిలో సెక్యూరిటీ ఏజెన్సీ ఏగిల్ గ్రూప్ సిబ్బందికి మూడు నెలలుగా జీత భత్యాలు చెల్లించలేదన్నారు. సర్వే అనంతరం ఏ ఐ వై ఎఫ్ ప్రితినిధి బృందం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీదేవి కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్,బాలు,విజయ్,వంశి, సీనియర్ కార్మిక నేత చెట్టుకింద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకొలుపుదాం

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ-

డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని మేలుకొలుపుదాం కళాయాత్ర లోగోను ఆవిష్కరించిన ఆహ్వాన సంఘం చైర్మన్ గౌరవ పొన్నం ప్రభాకర్ మంత్రివర్యులు ట్రాన్స్పోర్ట్ - బిసి వెల్ఫేర్ మరియు హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ తెలంగాణ లంగాణ ప్రభుత్వం ప్రజానాట్యమండలి నిర్వహించే "డ్రగ్స్ నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం" అనే ఎగ్జిబిషన్-కళాయాత్ర పేరుతో డ్రగ్స్ పట్ల ప్రజల్ని యువకులకి యువతులకి విద్యార్థులకు వాహన కల్పించడం కోసం, ఈ కళా యాత్ర ఎగ్జిబిషన్స్ నిర్వహించడం జరుగుతుంది అందమైన హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ భూతం ధనికుల పిల్లలు ,సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు విద్యార్థులు , యువతను యువతులను మరియు మధ్యతరగతి కుటుంబాలను వారు వీరు అనే తేడా లేకుండా పట్టిపీడిస్తున్న డ్రగ్స్ భూతం ఈ డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టడం కోసం ప్రజానాట్యమండలి యాత్ర నిర్వహించడం జరుగుతుంది హైదరాబాదు నగరంలో చదువుకుంటున్న కొంతమంది యువకులు, విద్యార్థులు సిగరెట్ను సరదా కోసం తాగి నెమ్మదిగా అలవాటు పడేవారు కానీ ఇప్పుడు కాలం మారింది డ్రగ్స్ ను స్టయిల్ కోసం, గొప్పల కోసం తీసుకొని దానికి బానిసలు అవుతున్నారు, విలువైన జీవితాన్ని,




కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకుంటున్నారు ప్రభుత్వం డ్రగ్స్ ను ఎంత కట్టడి చేసినా డ్రగ్స్ మాఫియా వివిధ రూపాల్లో వ్యాపారం సాగిస్తూ చివరకు చిన్న పిల్లలు తినే చాక్లెట్స్ లో డ్రగ్స్ కలిపి వ్యాపారం చేస్తూ పిల్లల చెలగాటమాడుతున్నారు ముఖ్యంగా దేశ అభివృద్ధి లో ప్రముఖ పాత్ర పోషించవలసిన యువత డ్రగ్స్ మాఫీలో పడి జీవితాలను చీకటిలో కి నెట్టి వేసుకుంటున్నారు ముఖ్యంగా హైదరాబాదు నగరంలో విద్యార్థులు ,యువకులు, సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు మధ్యతరగతి పిల్లలను పట్టిపీడిస్తున్న ఈ "డ్రగ్స్ నీ నిర్మూలిద్దాం- సమాజాన్ని మేలుకొలుపుదాం " అనే కళాయాత్ర పేరుతో ప్రజా నాట్యం మండలి ఎగ్జిబిషన్ మరియు కళారూపాల ద్వారా హై స్కూల్స్ ,జూనియర్ , డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ ,కాలేజీల్లో కళారూపాల ప్రదర్శనల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్ని, యువతను ప్రజల్ని చైతన్యవంతో చేయడం కోసం 2024 జూన్ 1 నుండి 31 వరకు ఎగ్జిబిషన్స్, మరియు ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు కళాయాత్ర తో వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి పూనుకుంది ఈ సందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ప్రకటించారు ఆహ్వాన సంఘం చైర్మన్ గా పొన్నం ప్రభాకర్ బీసీ వెల్ఫేర్ ట్రాన్స్పోర్ట్, మరియు హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు చీఫ్ పాట్రన్స్ గా బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీ అశోక్ తేజ సినీ గేయ రచయిత ,డాక్టర్ మాదాల రవి సినిమా హీరో, డాక్టర్ ఎం రాజారావు గాంధీ హాస్పిటల్ సుప్పండెంట్, డాక్టర్ నాగేందర్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్, డాక్టర్ నీలిమ, డాక్టర్ జి.యన్ రావు ప్రముఖ దంత వైద్యులు సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి భారత్ ఇన్స్టిట్యూషన్స్, డిజి నరసింహారావు కార్యదర్శి పట్నం సంస్థ ప్రధాన కార్యదర్శి నాగటి మారన్న కోశాధికారి డి మహారాజ్ ప్రకటించడం జరిగింది ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో డిజి నరసింహారావు, నాగటి మారన్న .పి మల్లేష్, ఈ రఘు. డి మహారాజ్ సోమేశ్ .పి కళ్యాణ్. సునీత. తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రులకు విప్ వినతి

జగిత్యాల ప్రజా స్వేచ్ఛ-

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం పనులను,నియోజకవర్గలో ప్రాజెక్టుల ఆధునీకరణ తోపాటు ఇతర అభివృద్ధి పనులు గురించి మంగళవారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు లను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,ఎమ్మెల్యే విజయ రమణ రావు ,ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని 12,479 ఎకరాల



ఆయకట్టుకు నీరందించే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టాలని,అదే విధంగా 230 ఎకరాల ఆయకట్టుకు శాశ్వత నీటి వనరులు అందించే గొల్లపెల్లి మండలంలోని రంగదాముని పల్లె రిజర్వాయర్ ఆధునికీకరణ మరియు 18 వందల ఎకరాల ఆయకట్టుకు శాశ్వత నీటి వనరులు అందించే వెల్గటూర్ మండలంలోని జంగనాల ప్రాజెక్ట్ ఆధునికరణ,అదే విధంగా నియోజక వర్గంలో ఉన్న గోదావరి నది ఎత్తిపోతల పథకాల నిర్వహణను ప్రభుత్వం చేపట్టాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందనీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి,అట్టి ప్రాజెక్టకు సంబందించిన నివేదికలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని,అదే విధంగా నియోజక వర్గంలో ఇతర అభివృద్ధి పనుల గురించి కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కూడ కలిసి వారికి విన్నవించడం జరిగిందనీ వారు కూడా అట్టి వినతుల పై సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా తెలిపారు.

www.prajaswecha.com

# న్యాయ సలహా



## సెక్షన్ 307 IPC - హత్యాయత్నం

### హత్యాయత్నం

ఎవరైనా అటువంటి ఉద్దేశ్యంతో లేదా జ్ఞానంతో ఏదైనా పని చేస్తే, మరియు అలాంటి పరిస్థితుల్లో, ఆ చర్య ద్వారా అతను మరణానికి కారణమైనట్లయితే, అతను హత్య నేరానికి పాల్పడతాడు, పదేళ్ల వరకు పొడిగించబడే ఒక వివరణతో కూడిన జైలు శిక్ష విధించబడుతుంది, మరియు జరిమానా కూడా విధించబడుతుంది; మరియు, అటువంటి చర్య ద్వారా ఎవరికైనా గాయం అయితే, నేరస్థుడు జీవిత ఖైదు లేదా ఇంతకు ముందు పేర్కొన్న విధంగా శిక్షకు గురవుతాడు.

**జీవిత ఖైదీల ప్రయత్నాలు** : ఈ సెక్షన్ కింద ఎవరైనా నేరం చేసిన వ్యక్తి యావజ్జీవ కారాగార శిక్షకు గురైనప్పుడు, అతను గాయపడితే మరణశిక్ష విధించవచ్చు.

సాధారణంగా హత్య కేసుగా సూచించబడుతుంది, ఒక వ్యక్తి మరొక వ్యక్తి మరణానికి కారణమయ్యే కేసులకు సంబంధించినది. ఈ విభాగం ఒకరి ప్రాణాలను తీయడానికి ప్రయత్నించే చర్య యొక్క తీవ్రతను గుర్తిస్తుంది మరియు తదనుగుణంగా చట్టపరమైన పరిణామాలను విధిస్తుంది. ప్రయత్నం విజయవంతం కానప్పటికీ, మరొక వ్యక్తికి ప్రాణాంతకమైన హాని కలిగించే ఉద్దేశపూర్వక మరియు ఉద్దేశపూర్వక చర్య ఉన్న పరిస్థితులను ఇది కవర్ చేస్తుంది.

హాని నుండి వ్యక్తులను రక్షించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది మరియు ప్రాణాలకు హాని కలిగించే హింసాత్మక చర్యలను అరికట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ నిబంధన కింద దోషులుగా తేలిన నేరస్థులు వారి చర్యల యొక్క గురుత్వాకర్షణ మరియు సంభావ్య హాని కారణంగా జైలు శిక్షతో సహా తీవ్రమైన జరిమానాలను ఎదుర్కోవచ్చు. ఈ విభాగం హింసాత్మక చర్యలకు వ్యతిరేకంగా నిరోధకంగా పనిచేస్తుంది మరియు జీవించే హక్కును సమర్థించడం మరియు సమాజంలోని వ్యక్తుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడంలో న్యాయ వ్యవస్థ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.



## తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి

హై కోర్టు న్యాయవాది - తెలంగాణ

Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492